# విధి విధానం

యామిజాల శంకరం

ఎక్కడ, ఎప్పుడు, ఎట్లా అనే ప్రశ్నలు వేయకండి. మంచి కథ చెబుతా. కథ అంటే, కల్పనేగా! మరింకేం?

*  *  *

నిట్టమధ్యాహ్నం. తీవ్రమైన ఎండ. కండ్లు, ముఖం చిట్లించుకొని, చెట్ల ఆకుల సందుల్లోంచి, ఒకసారి ఆకాశంకేసి చూచాడు రావు. ఆ వటవృక్షంక్రింద చతికిలబడి, వాటరుబాటిలు తెరచి, ముఖం తుడుచుకుని, కండ్లు మూసుకొని, కటిక ఉప్పటినీళ్లు రెండుగుక్కలు త్రాగి, నోరు చప్పరిస్తూ, గుటకలు వేశాడు. ఉప్పునీరు దాహమేగాక ఆకలి చంపుతుంది.

ఇంకా అతనిగుండె దడదడ కొట్టుకుంటోంది. కండ్లుమూస్తే ఆ భయంకర సంఘటన కండ్లముందు నాట్యంచేస్తోంది.

భారతీయసేన వైద్యదళంలో సిపాయి అతను. ఈ విదేశం వచ్చాడు. ఇవ్వాళే అతను పునర్జన్మించాడు. సూర్యోదయంతో పాటు, కిరణాలవాలులో కనిపించకుండా విమానాలు క్రమ్ముకున్నాయి, మేఘాల్లా. సెంట్రీ విజిలు విపరీతంగా వేశాడు. గబగబ పరుగున్నారు ట్రెంచెస్‌లో. చాలామంది చేరలేకపోయారు. ధనధనమని బాంబులవర్షం. పయ్యన విమానం నేలదాకా వచ్చి, ఫెడీల్లుమంటూ బాంబు విసరి, ఝుర్రున ఎగిరేది. అంతా అయిదునిముషాలు పట్టలేదు. అంతా సర్వనాశనం.

కొంతసేపైనతరువాత లేచి తడిమి చూచుకున్నాడు. ఎక్కడా దెబ్బతగులలేదు. తలెత్తాడు. ట్రెంచి మూడువంతులు నాశనమయింది. ప్రక్కగా చూచాడు. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సింగ్ పట్టి కరుచుకుని ఉన్నాడు. తట్టాడు. శవం కదులుతుందా? జేబులు వెదికాడు. ఇన్ని గుండ్లు, పిస్టల్, ఇంత డబ్బు దొరకాయి. జేబుల్లో క్రోసివేశాడు. ముందుకు చూచాడు. ఏడంతస్తుల భవనం నేలమట్టమయింది. భగ్గున మండిపోతోంది. చుట్టూ చూచాడు. ఎవరూ లేరు. వాటరుబాటిలు నింపుకున్నాడు పైపు వద్ద. ముఖం కడిగాడు. ముందుకుసాగాడు. కిచెన్ సమీపించాడు. నేలకొరిగింది. ఏమీ లేదక్కడ. ఇంత ఉప్పుదొరికింది, నీళ్ళల్లో కలిపాడు.

ఏమైన తింటే బాగు. ఏమీ లేదాయె. ఏంచేయటం? ఎటుపోవడం? అంతా శ్రమ కాస్తాల్లోకి పోయింది. ప్రాణాలు దక్కించుకోవాలనుకుంటే పారిపోవడమే.

ఇప్పటిదాకా నడచి యిప్పుడే యీ శిథిల తరుచ్ఛాయ చేరాడు. అలసట, ఆకలి. నిద్దుర పోకొట్టింది, బరువుగా కనురెప్పలు వాలిపోయాయి.

బాగా నిద్రపట్టిందతనికి. ఎవరో తట్టి, పిలిచి లేపారు. ఉలిక్కిపడి లేచాడు. కెప్టెన్ ముఖర్జీ కండ్లముందు కనుపించాడు. ఇంత కడుపుతో, గుండ్రని శరీరంతో, ముడుతలు పడిన ముఖంతో ముసలి ముఖర్జీ ముందు నిలుచుని ఉన్నాడు. ఇద్దరిలో ఏదో ఆనందం. ఈ దుర్గమారణ్యాల్లోంచి, యీ ప్రమాదం నుండి బ్రతికి బయటపడటానికి ఒకరికొకరు.

రావు లేచి శాల్యూట్ చేశాడు.

"ఇంకా శాల్యూటులేమిటి? బయటపడే మార్గం చూడు మిస్టర్ రావ్..." అన్నాడు చేయిపట్టుకొని.

"ఇంకా ఎవరైనా బ్రతికిఉన్నారో, మనవాళ్ళు..." అన్నాడు రావు.

"ఏమో! భయంకరమైన ఆ బాంబింగ్ అయిన తరువాత ఎంతోసేపు ఆ పిట్‌లో నే ఉండిపోయాను. ఆ మంటలు, ఆ బాంబులు— అబ్బ ఎంత భయంకరమైంది మన జీవితం. నేను బ్రతికి ఉన్నానో లేదో నాకే అనుమానమొచ్చింది. బాగా ఆకలవుతోంది. పాచిముఖం కడుగలేదు..."

"నేనుకూడా..."

"ఎలామరి?..."

"అదిగో! దాపులనే ఓపల్లె కనుపిస్తోంది. ప్రయత్నిస్తాను..."

"ఇలా వెళ్ళకు..."

"ఏం కెప్టెన్?..."

"ఏమైనా జరిగితే? మారువేషం వెయ్యి. ఈ యూనిఫారం తీసివెయ్యి. పిస్టల్ ఉందా?..."

"నాదగ్గర?"

"నాదగ్గరుంది..."

"నాదగరకూడా ఉంది..."

"బాగ్లో పెట్టుకో. నేనెక్కడ ఉండేది?"

"ఆ చెట్టువద్ద కూర్చో..."

"ప్రొద్దు వాలిపోయింది. త్వరగా వచ్చెయ్యి. చీకటిపడితే దారిమరిచిపోవచ్చు..."

"సరే..."

వెళ్ళాడు రావు. అతనికి ఆశ్చర్యమేసింది. సహజగంభీరుడు, అతికఠినుడు అయిన యీ కెప్టెన్ ఎంత దిగజారిపోయాడు. ఎంత అప్యాయతతో మాట్లాడుతున్నాడు.

కెప్టెన్ కూలబడ్డాడు. చీకటికూడా



వడింది. రావు రాలేదు. అనుమానం, భయం కలిగాయి.

"ఇంతసేపయిందేం?..."

"బ్రతికి వచ్చాను..."

"ఏం?..."

"ఇదంతా శత్రుహస్తాల్లోకి పోయింది. ఇదివరకే యిక్కడి పెద్దపెద్దల్ని కొనేశారుట వాళ్ళు. మనం అంటే చంపటానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్ళు కాకపోయినా, మనవాళ్ళనుకున్నవాళ్ళే మన్ని అంత మొందించి ఉండేవాళ్ళు."

"అబ్బ! వ్యతిరేకంగా అంత ప్రచారం సాగిందా?..."

"విపరీతంగా. నేను ఒక దుకాణంలో రొట్టెలడిగాను. వాడు పసిగట్టాడు. లోపలకు తీసుకొనిపోయాడు. నేనూ మొండి ధైర్యంతోనే ఉన్నాను. దమ్ముకుంటున్నట్లు, బొడ్డువద్దే చేయి ఉంచాను. అతడు ఇద్దర్ని చంపి చావాలనుకున్నాడు. 'మీది హిందూదేశంకదూ?...' సూటిగా అడిగాడు. 'అవును' అన్నాను. అప్పుడు చెప్పాడిదంతాను.

"మీకెందుకింత అభిమానం?" అన్నాను. "నిరపరాధుల్ని. నిస్సహాయుల్ని చంపటం ధర్మంకాదు,' అన్నాడు. ఈదేశపు సరిహద్దులు దాటేంతవరకు జాగ్రత్త...' అన్నాడతను."

చెరో రెండురొట్టెలూ తిన్నారు. దగ్గరే ఉన్న చెరువులో యిన్ని నీళ్ళుతాగి, వాటరు బాటిళ్ళు నింపుకున్నారు. దారిపట్టారు.

అడవిలో దార్లు అల్లిబిల్లిగా ఉంటాయి. తెలిసిన అరణ్యాల్లో దారి పగలే మరచిపోతాం. పైగా రాత్రి. దుర్గమారణ్యం.

దూరంగా క్రీనీడల్లోంచి ఏదో తెల్లటి ఆకారం వస్తోంది. కెప్టెన్ ముఖర్జీ కంగారు పడ్డాడు.

"భయపడకు ముఖర్జీ! పిస్టల్ జాగ్రత్త.."

కాని వణుకుతున్నాడు ముఖర్జీ.

"నువ్వు మామీద హుకుం చెయ్యటానికి తప్ప, యింకెందుకూ పనికిరావు..." రావు చిరాకుపుట్టి మాట విసిరాడు.

"రావ్!..." అలవాటైన అధికార దర్పం తలెత్తింది.

'అరవకుండా ఆ చెట్టుచాటుకు పద..." చెయ్యిపట్టి లాక్కుపోయాడు. పూర్తిగా అతనిమీద ఆధారపడవలసివచ్చిన ముఖర్జీ వచ్చినట్లు ఊరుకున్నాడు. ఒక ప్రాను ప్రక్కన దాక్కుని చెరోప్రక్కనుండి చూస్తున్నారు. చేతుల్లో పిస్తోళ్ళు సిద్ధంగా ఉన్నాయి.

ఆ ఆకారం కొంతదూరం వచ్చి ఒక చెట్టుక్రింద కూలబడింది. చాలాసేపు గడచింది. ఆ ఆకారం లేవలేదు. తెల కొరిగింది.

ముఖర్జీ పారిపోదామన్నాడు. రావు అలా కాదంటూ చెట్టు చాటుచేసుకుంటూ ముందుకు నడచాడు. వద్దంటూ రావు చెయ్యి బట్టి లాగాడు ముఖర్జీ... "వదిలేయ్ చెయ్యి...నువ్వు వెళ్ళు..." దూసుకుని పోయాడు. రావుని ప్రేల్చివేద్దామన్నంత కోపం వచ్చింది ముఖర్జీకి. తన ఆఫీసరు గిరీకి ఆమాత్రం మర్యాద లేకపోవటం చిన్నతనంగా తోచింది.

"హల్లో కెప్టెన్..." దూరంనుండి రావు కేక "రా. రా. ఎవరోకాదు. నర్స్... సుందరి!"

"ఆఁ..." అన్నాడొక్కసారి. తన బరువుతూ చేరుకున్నాడు.

సుందరికి ఇరవై సంవత్సరాలుంటాయి. చక్కగా ఉంటుంది. నడక, నవ్వత, ఆ అమ్మాయి అందానికి వన్నె తెచ్చాయి. హంసలాగా నడచిపోతూ ఉంటే, ఆ దొండపండుకేసి, కాకుల్లాంటి సిపాయిలు, నోళ్ళు తెరచుకుని చూస్తూ ఉండేవారు. కొమ్ములు తిరిగినవాళ్ళుకూడా, ఆ నిప్పును ముట్టుకోబోయి చేతులు కాల్చుకున్నారు. కుసుమ సదృశమైన ఆ కోమలహృదయాన్ని, విచ్చిన అరవిందంలాంటి ముఖమండలాన్ని, ఆ సోయగాన్ని,-ఇలా, యీ గుండ్లమాటున, యీ తుపాకులచాటున, పారేసి, గుండ్లు కడుగుతూ, రక్తాన్ని అద్దుతూ, ఎముకలు సరిచేస్తూ, కట్టుకట్టుతూ, - ఆ వెన్నెలలను ఎందుకు చీకట్లు పులుముతోందో!

"దాహమవుతోంది..." స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడింది. మరోదేశంలో మన వాళ్ళిద్దరూ కలుస్తారు.

రావు వాటరుబాటిల్ యిచ్చాడు. త్రాగింది. రెండు రొట్టెలు యిచ్చి "ఇది తిను..." అన్నాడు. సుందరి తింటోంది.

"చేతికేమయింది?..." అడిగాడు.

"దెబ్బ తగిలింది. నేను మట్టిలో కూరుకొనిపోయాను. బాంబుల భయానికి మతిపోయింది. చాలాసేపటికి తెలివివచ్చింది. మట్టిలోంచి బయటపడటానికి విశ్వప్రయత్నం చేశాను. ఈ చేయి నెత్తురు కారుతోంది. కట్టుగట్టాను."



# ★ విధి విధానం ★

"మొత్తానికి బయటపడ్డావు"...

"ఇంకా మీరిక్కడే ఉన్నారేం?"...

"ఏం?"...

"అదిగో బాంబింగ్ జరిగిపోయినచోటు"

"హల్లో ముఖర్జీ! భూమి గుండ్రంగా ఉంది"...అంటూ చెప్పాడు.

"తిరిగిరాబట్టే మనం కలుసుకున్నాం" అన్నాడు రావు.

"ముఖర్జీ...మీతో...ఎలా కలిశాడు?"

"ఏం? అలా అడుగుతున్నావ్?"

"ఏమీ లేదు."

"పదండి" అన్నాడు రావు. "ఇవాళ మనం రాత్రింబవళ్ళు ప్రయాణం చేయాలి."

"రావ్!"...పిలిచాడు ముఖర్జీ. "ఒక్క ఖబరు చెప్పేదా?"

"ఏమిటది?"...

"ముగ్గురూ ప్రయాణం చేయకూడదు. ఆడవాళ్ళతో అసలు చేయరాదు."

"అయితే"...

"తొందరపడకు. మనం ప్రమాదంలో వున్నాం. పైగా నడిచిపోవాలి. ఈవిడను వెంటపెట్టుకోవటం మంచిది కాదుసుమా!"

"నావంట్లో శక్తివుంది" అంగీకుంది సుందరి. "నా బరువు మీరేం మోయక్కర లేదు ముఖర్జీ! పరాయిదేశంలో, పరాయివానిలా నా వలేను. భగవంతుడు దార్లో నే" ఆగింది.

"భయపడకు."

"నీకు తెలియదు రావ్! ఇవ్వాళ అతని వెంట వస్తానని మధ్యాహ్నం అతని కాళ్ళు పట్టుకున్నాను...కాని...కాని"...

"ఈవిడను తప్పకుండా మనతో తీసుకు వెళ్ళాలి"...

"రావ్! చాలా పొరపాటు. ఈవిడ వల్ల ప్రమాదం కోరి తెచ్చుకోలేం?"

"ఫరవా లేదు"...

"నేను వద్దని ఆజ్ఞాపిస్తున్నాను"...

"నీ హోదా ఏనాడో పోయింది. ఇష్టముయితే మాతో రా. సైనికుడు చావుకు భయపడడు. ఒక్క ఆడదాన్ని రక్షించలేని మనం, దేశాల్ని జయిస్తాం! ధిక్కరిస్తున్నాను నీ ఆజ్ఞను..."

"పేల్చిపారేస్తాను" ... ఉగ్రుడయ్యాడు ముఖర్జీ.

"నువ్వు చీమను చంపలేవు. అవతల పారేయి. పిస్తోలుకి అవమానం. రా సుందరీ!" పోతూనే వున్నారు.

ఏం చేయటానికీ ముఖర్జీకి తోచలేదు. కోపాన్ని, తన అసమర్థత చాటున దాచుకున్నాడు. తప్పనిసరి. వెంబడించాడు.

దారి, డొంకాలేని ఆ అరణ్యంలో, నక్షత్రాల గుర్తులుపట్టుకుని దిక్కులు వెతుక్కుంటూ సాగారు.

ఎండుకు చెట్టుసచేరుకుని రొట్టెలుతిని, నిద్ర తీశారు.

"ఒక్క చుక్క వుంటే, ఎంత బాగుండేది" చప్పరించాడు రావు. నవ్వింది సుందరి... "వస్తే అలసటా, గిలసటా...ఏం లాభం."

"సీసాలు కూడా అయిపోయాయి" అన్నాడు కెప్టెన్.

"దార్లో నింపుకుందాం" అని తెలుగులో సుందరితో అన్నాడు రావు. "వీడి బొంద. ప్రతిదానికి ఏడ్చిస్తాడు. మళ్ళీ ఆఫీసరు హోదా. ఈ అడవిలో అన్ని జవానులలా సమకూర్చాలి వీడికి. చచ్చేట్టు ఏడిపిస్తా."

"ఏమిటి ఆఫీసర్ అంటున్నావ్..." ఆఫీసరు అన్న యింగ్లీషుపదం పట్టుకొని అడిగాడు ముఖర్జీ.

"ఏం లేదు. ఆఫీసరు గారికి ఎన్ని కష్టాలొచ్చాయో చూడు అంటున్నాను......" అన్నాడు.

"అనుమానపడడు..." అంది సుందరి.

"వాడింకేం చేస్తాడు. ఆ బొజ్జ, ఆ శరీరం..."

సుందరి పకపక నవ్వింది...

"లండి"—అన్నాడు ముఖర్జీ. లేచారు, పదిమందితో చావు పెండ్లితో సమానం. విధి ప్రేరేపణవల్ల వాళ్ళిలా కలుసుకున్నారు. ముగ్గురూ మూడుకోణాలనుండి వచ్చారు. వారి జన్మస్థలాలు వేరు. వారు పనిచేసే స్థలాలుకూడా వేరు. ఇక్కడికి వచ్చికూడా కొద్దికాలమే అయింది. ముభావమైన ముఖ పరిచయాలుమాత్రమే ఉన్నాయి. కాని యిప్పుడు ఇక్కడి కష్టసుఖాల్లో భాగస్వాములు.

ముగ్గురి మనస్తత్వాలు వేరు. ముఖర్జీ గర్వంతో, హోదాకోసం, గౌరవంకోసం ప్రాకులాడుతాడు, సంఘంనుంచి, సంస్కారంనుంచి విసరివేయబడ్డట్లు ఉంటాడు.

నిర్వికార నిరంజనుడిలా ఉంటాడు రావు. దేన్నీ అతడు యిదిగా తీసుకోడు. రాగద్వేషాలకు, మమకార వికారాలకు అతీతుడుగా కనుపిస్తాడు. నిర్లక్ష్యం, తెగింపు, సాహసం అతనిలో కనుపిస్తాయి. బుద్ధికి తోచింది చేస్తాడు. డ్యూటిలో కూడా అంతే. చేయమన్నారు కాబట్టి, చేయాలి కాబట్టి చేసేవాడు. మరతుపాకిలాంటి మనిషి. మాటనొక్కితే మారణహోమమే. లేదా మూలఉంటాడు —తుపాకి అంతేగదా! చమత్కారంగా మాట్లాడుతాడు. అందర్నీ నవ్వించి, అందరికి కావలసినవాడులా ఉంటాడు. కాని అందరికి దూరంగా ఉంటాడు.

పెడసరంగా గడుసరిగా మాట్లాడుతుంది సుందరి. డ్యూటీలో ప్రవేశిస్తే మిగతా నర్సులు, సిస్టర్సు, డాక్టర్లు భయపడేవారు. కమాండింగ్ ఆఫీసరుకుకూడా అదురే. తన్ను విధి నిర్వహణలోని నిపుణత్వంతో, ఇతరుల ప్రమత్తతను కొరడాతో చురుక్కుమన్నట్లనిపించేది.

ముఖర్జీ మహాశయుని మెదడు అనుమానంతో నిండింది. తనకు రాని భాషలో తనను వాళ్లు అపహాస్యం చేస్తున్నట్లు గ్రహించుకున్నాడు. ఇంతకూ కారణం సుందరి. ఆమెను మ్రింగివేద్దామన్నంత కోపం ఉంది అతనిలో. అసలే ఆడవాళ్ళతో ప్రయాణం కూడదనుకుంటున్నాడు.

గమ్మత్తుగా మాట్లాడుతూ, నవ్విస్తూ నడుస్తున్న రావుకు, అతనితో భాగంపంచుకుంటున్న సుందరికి నడచిన శ్రమే లేదు. సన్నటి దారికుండా. కొండనానుకొని నడుస్తూంటే, రావు నవ్వించటంవల్ల, సుందరి నవ్వుతూ రాయిమీద కాలుమోపి పట్టుతప్పి వెనకున్న ముఖర్జీ మీద పడ్డది.

"ఊఁ..." కోపంతో ముందుకు నెట్టాడు ముఖర్జీ.

"డేంజర్ ...డేంజర్ ......" అన్నాడు రావు.

"ఎవరికి?..."

"నీక్కాదులే. నువు పడ్డా బంతిలా లేస్తావు... కాని" విరగబడినవ్వింది సుందరి.

"నాకు ముందే తెలుసు—నువు నడవలేవని..." అనుకున్నాడు ముఖర్జీ.

"ముసలితాతవు, నువ్వన్నావు—కాస్త ఎత్తుకుంటావని..."

"చాల్లే వేళాకోళం" ముఖర్జీని ముసలివాడంటే మహాకోపం. తన పడుచుతనం నిరూపించటానికి ఎన్నో నిదర్శనాలు చూపుతానంటాడు, ఆ యాభయ్యోపడిలోపడి చింత చచ్చినా పులుపుచావని యువకుడు.

"ఈ ముఖర్జీకి యింత ముసలితనంలో కూడా యీ ఉద్యోగం ఎందుకో!..." అన్నది సుందరి రావుతో.

"పెద్ద జీతమాయె."

"ఎందుకిదంతా?"

"అని అనకు."

"కానీ ఖర్చు పెట్టడు. పిసినారి..."

"మాట కట్టేవాళ్ళు ఖర్చు పెడతారా"

"గట్టి మనిషి..."

"కాకపోతే ఇంతమంది చచ్చారు. వీడు చచ్చాడా?"

"ఏమిటి మీరు మాట్లాడుకుంటున్నది?" ...అతి ఆప్యాయంగా అడిగాడు, అసలు విషయం తెలుసుకుందామని ముఖర్జీ.

"నీ గురించి కాదు..." ఒక్కమాటలో చెప్పాడు రావు. దానర్థం నీ గురించేనని తిప్పి చెప్పటం కదూ? తెలివున్నవాడు

యిటే గ్రహిస్తాడు.

నవ్వి పెగి "అబ్బ!...అబ్బ" అంటూ పొట్ట చేత్తో పట్టుకుంది సుందరి.

"అసలు విషయం నేను చెబుతా. నన్ను పెంచుకోరాదు తాతా! ఈ డబ్బంతా ఏం చేస్తావు?..." అంది.

"ఓహ్హో! ఛస్. ఆడదాన్ని పెంచుకోవడం!" అన్నాడతను.

ఇలా ఎంతదూరం నడవాలో, ఎక్కడికో, గమ్యస్థానమెక్కడో ఏ ఒక్కరికీ తెలియదు. అడవులు పట్టుకుని, కొండల నెక్కిదిగుతూ సాగిపోతున్నారు. నిన్నల్లా అయింది. ఇవ్వాళ రెండోరోజు. ఆకలి కాల్చేస్తోంది. సాయంకాలం కావచ్చింది. నిన్న దాహమైతే యిన్ని నీళ్ళయినా ఉన్నాయి. ఇవ్వాళ పచ్చి మంచినీళ్ళయినా మ్రింగలేదు. ఎక్కడా నీరు కనుపించదాయె. ఏదైనా పైట భాగోతపు వేషం వేసి తిండి సంపాదించుకుందామన్నా, చూపు మేరలో ఊరు కానరావటంలేదు.

"రావ్!..." అంది సుందరి.

దిగులుపడ్డాడు ఆ పిలుపుతో రావు. అంత నీరసంగా, క్షీణంగా, విపరీతధ్వని వెలువడింది సుందరిగొంతు నుంచి.

"దా...హం..." అంది. తప్పటడుగుతో నడుస్తూనే ఉంది. ముంగురులన్నీ చెల్లా చెదరుగా ముఖం నిండా పడుతున్నాయి. ముఖం నల్లబడింది. తోటకూర కాడలా వాడిపోయింది. బలవంతాన నాలుకతో పెదిమలు తడుపుతోంది. తూలుతోంది. ఆగాడు రావు. చూచాడు. కాని ఏం చేయటం? ఎలా ఆమెను రక్షించటం.? సుందరి కూలబడింది.

"ఆమె యిక నడవలేదు...'—అన్నాడు ముఖర్జీ.

"అవును...మీరు...వెళ్ళండి... నేను... నేను..." మాట రావటంలేదు. గిర్రున నీళ్లు తిరిగాయి ఆమె కండ్లలో. అభిమానం దెబ్బ తినటంవల్ల, ప్రాణభయంవల్ల ఆఖరుదాకా నడువగలిగింది. ఇహ ఆమె ఒక్క అడుగు వేయలేదు. అరణ్యం, ఆ కొండలు, గుట్టలు, చెట్లు—రావు, ముఖర్జీ అంతా ఆమె కండ్ల ముందు గిర్రున తిరుగుతున్నాయి. ఏం జరిగింది? ఎందుకిలా తిరుగుతున్నారు? ఓహ్! గొంతు నెవరో పిసుకుతున్నారు. బలవంతంగా తన ప్రాణాలు గుంజుకుంటున్నారు? ముఖర్జీ...ముఖర్జీ...ఇదేంపని. ఎవరా వ్యక్తి? రావుకదూ! సమయానికడ్డుపడ్డాడు. తన్ను పిలుస్తున్నాడా! తనంటే ఎంత ప్రేమ అతనికి. ఏమిటీ అంటున్నాడు? సుఖమయం చేసుకోవలసిన యీ మధుయౌవనజీవితాన్ని, ఎందుకిలా యీ కర్కశ, కఠోరనియమాల మధ్య బిగించి, బంధించి, దుఃఖ భాజనం చేసుకుంటున్నదనా? పారిపోకండి. అయ్యో! వదిలేసిపోతారా! గొంతు... దాహం....

"స్మృతితప్పింది. ఇప్పుడేం చేయటం?" అన్నాడు రావు.

"నేను మొదటే చెప్పాను ముగ్గురం ప్రయాణం చేయరాదని, అందులో ఆడవాళ్ళతో అసలు వద్దని.

తీవ్రంగా చూచాడు ముఖర్జీని. తలవంచి సుందరి ముఖంలోకి చూచాడు. మతి తప్పిన ఆమె ముఖం ఏమో చేయబోతుంది. రావ్! నువుకూడా నన్ను వదిలి వెళ్ళతావా? ఇద్దరం తెలుగువాళ్ళంకదూ! ఇంతేనా! ఇక్కడే యీ అడవిలో కాకులు గ్రద్దలూ నన్ను పీక్కుతినవలసిందేనా?...'

"ఈవిడను రక్షించాలి." నిశ్చితార్థంతో అన్నాడు.

"ఎలా రక్షిద్దామని?"

"అందుకని."

"వెళ్ళిపోదాం. మన ప్రాణాలైనా—"

"ఏం పోతే..."

"రావ్!..."

"నమ్మకమేమిటి ముఖర్జీ మనంమాత్రం బ్రతికి బయట పడతామని?"

"ఆమె ఎలాగైనా చనిపోయేది!..."

"షటప్..." ఆమాట అతను వినలేదు.

"రావ్!..."

కొంతసేపు నిశ్శబ్దంగా గడచిపోయింది. ఆమె బాధ అతను చూడలేకుండా ఉన్నాడు. సాయం చేయలేకుండా ఉన్నాడు. ఏమిటీ చేయటం?

పక్షుల కలకలా రావం. ఆకాశం అరుణ రాగరంజితమయింది. సూర్యుడుతల్లి ఒడిలోకి చేరుకుంటున్నాడు. అతని కండ్లలో ఏదో ఆశారేఖ మెరిసింది:—" కెప్టెన్:..." లేచి నిలుచునిపిలచాడు." ఈ దగ్గర్లో ఎక్కడో ఒక పల్లె ఉండి ఉంటుందని మనస్సు చెబుతోంది. ఊరు లేనిచోట కాకులుండవు. దూరంనుండి లీలగా కాకుల కలకలారావం వినవస్తోంది. ఈమె అంతిమ ప్రయాణం ప్రశాంతంగా సాగాలి. నేను తిరిగి వచ్చే వరకు ఆవిడ జీవించి ఉంటే అదామె అదృష్టం. లేదా?...సరే. జాగ్రత్తగా ఉండండి. బహుశా త్వరలోనే తిరిగి వస్తాను. కనీసం నాకోసం అర్ధరాత్రివరకైనా చూడండి. అంతవరకు ఉండనసలు. రాకపోతినా— శత్రు హస్తాల్లో చిక్కాననో, ఏదో ప్రమాదానికి లోనైయుంటాననో గ్రహించి, మీరు వెళ్ళిపొండి." అంతే, చరచర వెళ్ళిపోయాడు.

చీకటి బాగా అలుముకుంది. రావు రాలేదు. సుందరి అతలాకుతలమవుతున్నది. బహుశా ఆమెకు మూర్ఛరోగము ఉండవచ్చుననుకున్నాడు ముఖర్జీ. భయంకరనిశీథి. చుట్టూ కాటు చీకటి. క్షణం యుగంగా గడచిపోతోంది. విసుగెత్తిపోయాడు ముఖర్జీ. అందులో ఆడపురుగుకు కాపలాకాయటం అతనిలాంటి వాడు చేయవలసింది కాదు.

రావు రాకడలేదు. ముఖర్జీ మహాశయుని మెదడు బహుముఖాలుగా నడిచింది. సుందరి బ్రతకటం కష్టం—స్పష్టం.

ఇంచుమించు రెండు రోజులనుండి ఆహారంలేదు. ఈ పరిస్థితులలో ఆవిడ ఒక వేళ లేచినా, నడవటం అసంభవం. ఇక్కడే మజిలీ వేసే ఎలాంటి ప్రమాదాలకు గురి కావలసి వస్తుందో! పైగా రావు వచ్చాడా— ఆమెను వదలడు. పైగా మొండిపట్టు. అతనికి చెప్పి తప్పించటం అసంభవం. అతన్ని మభ్యపెట్టాలి. అంతే! అతని తేలిగా వెళ్లింది. ఇలాగే ఎగురువెళుదాం. దారిలో కలుస్తాడు. అడుగుతాడు, చెప్పివేద్దాం, సుందరి స్వర్గస్థురాలయిందని, ఆవిడను వెతకి లాభం లేదు,




# పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యాప్తుగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేనయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City

# ★ విధి విధానం ★

వెళ్ళిపోవటం మంచిదని. కాసేపు ఏదయినా అంటాడు. రైటో! కదిలాడు.

ఈ భయంకర నిశ్శబ్దనిశీథిలో అనాథ, నిరాశ్రయ, స్మృతి విహీనను నక్కలకు కుక్కలకు ఎరచేసి, వీరాధివీరుడు నడక సాగించాడు.

గాఢాంధకారంలో దారి, డొంకా కనిపించటం లేదు. వెన్నెల వున్నట్లు చెట్ల ఆకుల సందుల్లోంచి సగంముఖం వెలుపు చేసుకున్న చంద్రుడు కనుపిస్తున్నాడు. ఎటు పోతున్నాడో, ఎటుపోవాలో అతని అర్థం కావటంలేదు.

ఎటూ పోలేకపోయాడతను. వెనకా ముందూ ఏ దారి తెలియటంలేదు. భయంతో వణికిపోయాడు. తనకు ప్రాయశ్చిత్తం యీ విధంగా జరుగుతున్నదా? కీడు చేయాలనుకున్నవారికి మేలెట్లు కలుగుతుంది? ఉన్నచోటనే తనెందుకుండలేడు? ప్రాణంమీద అందరికీ యింత తీపి ఉండదా? అయ్యో! భగవంతుడా! తనేం చేయబోయి, యేం చేశాడు.

ఎక్కడినుంచో విజిల్ వినిపించింది. ఇదెక్కడిది? అదిగో మళ్ళీ. ఎవరైయుంటారు? రావువద్ద కూడా విజిలుంది కదూ! ఇక ఏమైనాగాని, అతనెవరైనా గాని, తనూ విజిల్ వేశాడు... విజిలుమీద విజిలు. ఒకరికొకరు దగ్గరయ్యారు.

"హల్లో కెప్టెన్...!"

"హల్లో."

"సుందరెక్కడా?..."

"సారీ మిస్టర్ రావ్!"

"ఏమయింది?"

"నువ్వు వెళ్ళిపోయిన తరువాత ఓ అరగంట కామె—"

"ఏం జరిగింది?" ఆతురతతో అడిగాడు రావు.

"చనిపోయింది."

"ఆ..." కూలబడ్డాడు కటిక చీకట్లో. "ఆమె వెళ్ళిపోయింది. నేనామెను రక్షింపలేకపోయాను." డగ్గుత్తికతో అన్నాడు. క్షణమాగి "ఎక్కడా ఆమె?" అన్నాడు రావు.

"ఆమె ఎక్కడుంటే యిప్పుడేం ప్రయోజనం. ఆ మృతకళేబరాన్ని వదిలేసి, నిన్ను వెతుక్కుంటూ బయలుదేరాను."

క్షణం నిర్విణ్ణుడయ్యాడతను. "ఆమెను ...ఆమెను...వదిలి వచ్చావా? ఆవిడను ఎందుకు వదిలి వచ్చావు కెప్టెన్! నువు తప్పు చేశావు......చాలా తప్పు చేశావు. ఇప్పుడెక్కడా—ఆమె?..."

"ఎక్కడని చెప్పను! దారీ తెన్నూ లేని యీ అడవిలో ఎక్కడని వెతికటం. మమతలకు, మమకారాలకు యిది సమయం కాదు రావ్!"

"మంచిది ముఖర్జీ! ఆవిడ నలా వదిలి రాలేను. ఆవిడ శరీరం ఘాతుక మృగాలవల్ల కలుషితం కారాదు. ఆవిడను సమాధి చేయాలి."

"వద్దు రావ్! తొందరపడకు..."

"వదిలేయ్ చేతులు. నిన్నెందుకు చంపలేకపోతున్నానో తెలుసా?......" నడక సాగించాడు.

"రావ్!..." అదిరిపడ్డాడు.

రావు చరచరా నడుస్తున్నాడు. ముఖర్జీ అనుసరించాడు. చాలాసేపు వెతికాడు. ఎక్కడా కనుపించలేదు. ఆవిడను ఉంచిన చెట్టు కూడా కనిపించటంలేదు. నిరాశ, కోపం కలిగాయి. వెతగ్గా, వెతగ్గా కొంచెం దూరంగా ఓ తెల్లటి వస్తువు పడిఉండటం కనుపించింది. సమీపించారు. సుందరి.

దగ్గరగా కూలబడ్డాడు. "నువ్విట్లా మోసం చేస్తావనుకోలేదు సుందరీ! నిన్ను కాపాడలేకపోయాను. అసమర్థుణ్ణి నన్ను మన్నించవూ?..." ఏవో పలవరించాడు. అశ్రువులు రాని ఆమె చెక్కిళ్ళమీద పడ్డాయి. నుదుటిమీద చెయి వేశాడు. కొంచెం వెచ్చగా ఉంది. కడుపుమీద చెయివేశాడు. కొద్దిగా శ్వాస ఆడుతోంది. వాటరుబాటిలు తీశాడు. తన వేళ్ళతో నీళ్ళ చుక్కల్ని ఆమె గొంతు పెగిల్చి ఒకటొకటిగా వదిలాడు. చిన్న గుడ్డపేలిక తడిపి ముఖంమీద వేశాడు. ముఖంమీద బిందువులు చిలకరించాడు. మళ్ళీ ఇన్ని చుక్కలు ఆమె గొంతులో వదిలాడు. మెల్లగా గొంతు, ఛాతి నిమిరాడు. టేకుఆకు కోసి మెల్లగా విసిరాడు. మళ్లీ కాసిని నీళ్ళు వదిలాడు. ఆవిడలో చలనం లేదు. శ్వాస కొంచెం అందుతుంది. రెండు గుటకలు పడ్డాయి. అతని ముఖం ఆనందంతో ఆడింది. అతని కష్టం ఫలించింది. అదే అతనికి కావాలి.

దూరంగా కూర్చునిఉన్నాడు ముఖర్జీ మహాశయుడు. తీవ్రంగా ఆ గాతివిగ్రహాన్ని ఒకసారి చూచాడు. ముఖర్జీ ముఖం ఆ చీకటిలో మలినమయిఉండటంవల్ల ఏమీ కనిపించటం లేదు.

శ్వాస కొంచెం బాగా ఉంది. కళ్ళు విచ్చుబడింది. కొద్ది చలనం ఉన్నట్టుంది. మళ్ళీ కొద్దిగా నీరు పోశాడు.

తెల్లవారబోతోంది. ఇంతవరకు ముఖర్జీ, రావులు ఒకరినొకరు పలుకరించుకోలేదు.

"ముఖర్జీ..." ఇంత మామూలుగా పిలవటం యిది మొదటిసారి.

"ఆఁ..."

"నీకు యీవిడంటే యింత కోపం ఎందుకు?"...అతను మామూలుగా అడిగినా, అవి ములుకుల్లా నాటాయి ముఖర్జీకి.

"నాకేం కోపం?"...తత్తరపడ్డాడు.

క్షణమయిన తర్వాత అన్నాడు: "ఒక్క దేశపు వారం. విదేశాల్లో ఉన్నాం. ఆపదల్లో పడ్డాం. ప్రాణాలరచేతిలో పెట్టుకొని తప్పించుకొని పారిపోతున్నాం. దారి తెన్నూ లేని యీ గమనం ఎంతవరకో మనకే తెలియదు. గమ్యం చేరుతామో, చేరమో కూడాను. ముందెవరో, వెనుకెవరో చెప్పలేం! ఇప్పుడు కూడా వాదాలు, ఈర్ష్యలు, అసూయలు, కోపాలు, తాపాలు..."

కొంతసేపు మౌనంగా గడచిపోయింది: "ముఖర్జీ! నేను నావారు అని చెప్పుకునేందుకు ఒక్క చెల్లెలుండేది. అయిదు సంవత్సరాల్రకితం ఒక నిశిరాత్రి, గుడ్డిదీపపు వెలుతురులో, నావడిలో పడుకుని, దీనంగా, బాధగా, దిగులుగా నన్ను చూస్తూ, మౌనంగా, నాకేదో చెబుతూ, నాచేతుల్లో... నాకండ్లలోకి చూస్తూ...నా చెల్లెలు చనిపోయింది." అతని గొంతు. బిగుసుకుంది. క్షణం మాట పెగల్లేదు.

భుజంమీద పంచి తీశాడు రావు. "ముఖర్జీ! దగ్గరలోనే ఒక గ్రామముంది. వెళ్లాను. వాడి కొట్టుమీద అయిదేరూపాయిల రొట్టెలున్నాయి. తెచ్చాను. రెండు రోజులు గడుపవచ్చు మనం. ఇదిగో! ఈ రెండు రొట్టెలూ తిను..." ఇచ్చాడు. తనూ ఒకటి రెండు తిన్నాడు. కాసిని, కాసిని నీళ్ళు త్రాగారు.

రావు లేచాడు. సుకుమార సుందరమైన ఆ శరీరం ఎత్తి తన భుజానికి వేసుకొని నిలుచున్నాడు. "పదముఖర్జీ! ఈ ఎత్తైన విగ్రహం, యీ బలిసిన శరీరం, యీ విశాలమైన వక్షస్థలం, యిలా సద్వినియోగమవుతుందని ఏనాడూ అనుకోలేదు." — ఆమెను అదుముకున్నాడు కండ్లు మూసుకుంటూ. "ఈమెలో కదలిక ఏర్పడింది. పూర్తిగా స్పృహరాలేదు. అంతవరకు ఆగటంమంచిది కాదు. సరిహద్దు దగ్గరలో ఉందట. బహుశా రెండుమూడు రోజుల్లో చేరిపోతాం. ఆ తరువాత ఆనందంలో మన కష్టాలన్నీ మరచిపోతాం..."

నడక సాగించారు. ముఖర్జీకి మతి నిజంగా పోయింది. నిన్నటనుంచి తిండ లేదు. ఇప్పుడు కదా రెండు రొట్టెలు తింది. నీరసం, నిస్సత్తువ క్రుంగదీస్తున్నాయి. కదుములు కట్టిన కాళ్ళు అడుగడుగు ఎదురు తిరుగుతున్నాయి. అయినా అతను విధినిర్వాహణకు వెనుకంజ వేయటంలేదు. అనుకున్న పని, చేయాలనుకున్న పని, మనస్సుకువచ్చిన దాన్ని చేయటానికి ఎంత ధైర్యం, సాహసం కావాలి. అతనిలో ఏ భావనా లేదు. చెడు తలంపుగాని, మంచి తలంపుగాని, ఏదీలేదతనిలో.

(మిగతా వచ్చేవారం)

★

# విధి విలాసం

## యామిజాల శంకరం



(గతవారం తరువాయి)

తెల్లవారింది ప్రకృతిలో చలనం వచ్చింది. సుందరిలో బాగా చలనం వచ్చింది. శీతల వాయువులు ఆమె సేదదీర్చాయి. రావామెను దింపాడు. వడిలో పదిలంగా పడుకో పెట్టుకున్నాడు. నోటిలో కొద్ది కొద్దిగా నీళ్ళు విడిచాడు. కొంచెంగా మింగింది కదిలిం . కండ్లయితే తెరువలేదు.

పలుచని, ఆచిన్ని నోటి, గులాబిరేకు పెదిమలు కదులుతున్నాయి. ఏదో మాట్లాడటానికి ప్రయత్నిస్తోంది. మెల్లగా గుండె నిమురుతూ మళ్ళీ కొంచెం నీళ్ళు పోశాడు. ఇప్పుడు బాగా మింగింది.

"పల్చని పదార్థమేదైనా ఉంటే బాగుండేది కదూ!..." అన్నాడతను. 'పదముఖర్జీ!' మళ్ళీ నడక సాగింది.

ఆమె ఏదో మాట్లాడుతోంది. స్మృతి విహీనమై ఉన్నప్పుడే అసలు విషయాలు బయటకొస్తాయేమో! ఆమె అంటోంది. "రాక!......నువు వచ్చావా! నీకోసమే చూస్తున్నాను.మనం...మనం...మన్ని ఆలోకంలో కలుసుకోనీయలేదు. నాకు తెలుసు రావ్! నన్ను ప్రేమిస్తున్నావు. దగ్గరగా రావూ! నీవడిలో పడుకుంటే ఎంతహాయిగా ఉంది. నీ విశాల వక్షస్థలంలో నాకింత స్థానమెందుకు! అందమైన నీ బాహుబంధాల్లో అమందానందం పొందుతాను .....

రావు చకితుడైపోయాడు. ఏమిటీ! తనామెను ప్రేమిస్తున్నాడా! కాదు...కాదు. ఆమె తన్ను ప్రేమిస్తోంది. అదీ సరికాదు. తనలో ఏముందని ఆమె ప్రేమిస్తుంది. ఓహో! ఏమిటిది; తన చెంప నిమురుతోంది. ఎందుకిలా తన జుత్తు వేళ్ళతో దువ్వుతోంది.

"నేనెక్కడా?" ఆమె తన బుజంమీద నుండి లేచింది.

"ఖంగారు పడకు పడుకో......" అంతకన్నా అతనికి సమాధానం లేదు.

ఆమె గ్రహించింది. సిగ్గుపడింది. ఆమె విదిలించుకుని, క్రిందకు జారింది. తూలింది చటుక్కున పట్టుకున్నాడు రావు.

"నీకింకా బాగా తెలివిరాలేదు సుందరీ! అలా కూర్చో;

ఆమె కూర్చుంది.

"రొట్టె తింటావా?..."

తల ఊపింది.

"ఇంద...మెల్లగా తినాలి. ఆరిపోయిన గొంతు కదూ. కొరపోతుంది. కొన్ని నీళ్ళు త్రాగు" ఆఁ...మెల్లగా...సెబాష్!

ఒక గంట గడిచిపోయింది. ఆమె నడుస్తానంటుంది. వద్దంటాడు రావు. కాని ఆమె నడుస్తున్నది. ఆమె నానుకుని గవు నడుస్తున్నాడు. ఆమె తూలిపోతూండేది. అతను పట్టుకుంటున్నాడు.

"నీకు తెలివిరాకపోతే ఎంత బాగుండేది"

"బాగానే ఉండేది"

బలవంతంగా ఆమెను పట్టి బుజాన వేసుకున్నాడు. "వద్దు...వద్దు..." పెనుగులాడింది.

"మిలిటరీ బలం..."

"అయితే నేను నైరృతి దిక్పాలకురాలిని..."

"అంటే?..."

"నరవాహనం కదూ!..."

"వేళాకోళం ప్రారంభించావన్నమాట. ఇదా ప్రతిఫలం..."

"ఏం? బాగానే ముట్టింది. నాలాటి అమ్మాయిని మట సాహసించలేవు. పైగా ఎత్తుకుంటున్నావు ఇంకేం?..."

"కూత పట్టావే..."

"అబ్బ! ప్రక్కలో పొడవకు. వళ్ళంతా నెప్పులుగా ఉంది..."

ప్రొద్దు బాగా ఎక్కింది. దగరలో ఒక కోనేరు కనిపించింది ముఖం, కాళ్ళూ, చేతులూ కడుక్కున్నారు. తలా రెండు రొట్టెలు తిన్నారు. కడుపునిండా నీళ్ళు త్రాగారు.

అంతా అలసి ఉన్నారు. పైగా రాత్రి ఒక్కరూ కన్ను మూయలేదు. ముందుకు పోవటం చేతకాలేదు. నిద్రపోరి గారు. ఎంత సేపు పడుకున్నారంటే, వాళ్ళు లేచేసరికి ప్రొద్దు బాగా వాలిపోయింది.

నవ్వుతూ, త్రుళ్ళుతూ నడక సాగింది. వారికి నాయకుడు రావు. ముఖర్జీ పరిస్థితే బాగా దెబ్బ తిన్నది. ఇంతవరకు అతి కఠినమైన క్రమశిక్షణ కలిగిన ఉద్యోగాల్లో ఉన్నారు. ఇంతవరకు ముఖరీ ఎలా చెబితే అలా జరిగేది. రావు చచ్చినట్లు వినాలి. కాలుకదపటానికి గాని, నోరు మెదపటానికి గాని వీలు లేదు అరఫర్లాంగు దూరంలో చూచి కట్టెలాగా నిలబడి శాల్యూట్ చేయాలి. ఇప్పుడు?

హోదాలు పెరగలేదు, తరగాలేదు రావు మళ్ళీ అతను సామాన్య సైనికుడు...ముఖర్జీ అధికారి. ఇప్పుడీ కాలంలో అంతా తారుమారయింది. ప్రభుత్వం మానవుణ్ణి, మానవ హృదయాన్ని వేరు చేస్తుంది. కాబోలు. ఆత్మయొక్క అంతసులు కొలిచేదెప్పుడు? ఎలా? ఈ చదువులు, ఈ డిగ్రీలు మనిషికి హోదా, గౌరవానికేనా! ఆత్మకేవి

లేవా? సామాన్యుల్లో ఉన్న సద్గుణాలు లెక్కకు రావా? ఛీ! ఎంత విశాల ప్రపంచ మిది!

ఎందుచేతనో మానవ నైజం ఆత్మను చంపుతుంది.

ఎందుచేతనో యీ అధికారం, హోదా, ఆత్మను అణచిపెడతాయి.

ఎందుచేతనో ఈ బానిస బ్రతుకుల గానుగెద్దులు మనస్సును మార్చివేసుకుంటారు.

ఎవరికి తెలుసు ఏ పుట్టలో ఏ పాముందో!

ఎవరికి తెలుసు ఎప్పుడేం జరుగుతుందో?

ఎవరికి తెలుసు ఎప్పుడెవరితో అవసరంపడి ఎవరి ఉపకారానికి చేయిచాచాలో?

ఎందుచేతనో ఎవరికి తెలుసు?

"సుందరీ!"...పిలిచాడు రావు.

"ఏం?"

"నీవంటే ముఖర్జీ కెందు కంత కోపం?"

"అతన్నడగ లేదా?"

"చెప్పలేదు."

"అతనిమీద చాలాసార్లు ఫిర్యాదులు చేశాను."

"ఎందుకు?"...

"ఒకటి, ప్రవర్తన గురించి; రెండు, విధి నిర్వహణలోని లోపం గురించి. చాలామంది కర్రపెత్తనం రాగానే మిడిసిపడతారు. క్రిందివారిని ఖాతరు చేయరు. క్రిందివారు కూడా మనుష్యులు, వీరికి చీమూ నెత్తురూ వుంది. ఇల్లాంటివి మరిచిపోతారు. తమకు తాము చాలాగొప్పగా అనుకుని గర్వంతో విర్రవీగుతారు. ఏం? మనంమాత్రం గాడిద చాకిరీ చేయటంలేదూ? అప్పనంగా జీతం తింటాడా ఎవరైనా? మరిపెద్దవాళ్లు మరీ చిన్నవాళ్ళను పురుగుల్లా ఏరి మాట్లాడుతూ వుంటారు."

ఆ తరవాత వారి ప్రయాణం బాగా సాగింది. చచ్చిపోతాము అనే భీతి తగ్గింది. ఆకలితో అనుక్షణం చచ్చేదానికంటే, ధైర్యంతో ఏక్షణమైనా చావునైనా ఎదుర్కోవటం మంచి దనే నిర్ణయానికొచ్చారు. రాత్రిళ్లు ప్రక్కపొంత పల్లెల్లో ప్రవేశించి, రావు ఏదో ఆహారపదార్థాలు తెస్తూనే వున్నాడు.

ఇవ్వాళ వారు తమ మాతృభూమిలో ఒకానొక చివర అడుగుపెట్టారని తెలుసుకున్నారు. అక్కడకు పదిహేను మైళ్ళ దూరంలోగాని రోడ్డు లేదు. అతరువాత ముప్ఫైమైళ్ళ అవతలగాని రైలు లేదు. పూర్తిగా అలసటపోయేటంతవరకు అక్కడే ఉండటానికి నిశ్చయించుకున్నారు.

వద్దన్నా సుందరి వినలేదు. వంట తనే చేస్తానన్నది.

"ఎవరినైనా వంటకు పెట్టుకుందాం! అలసివున్నావ్?"... అన్నాడు రావు.

"ఎందుకు? వాళ్ళు నాకంటే బాగా చేస్తారా?"...

"నువ్వే చేస్తానంటావు?"...

"భేషుగ్గా."

"నీకెందుకీ శ్రమ?"...

"నాకేదైనా పని చేస్తూ వుంటేగాని ప్రొద్దుపోదు. ఏమీ చేయకుండా వుండటం నాచేతకాదు. అందుకే నేను డ్యూటీలోకి వచ్చానంటే నర్సులు, సిస్టర్లు, డాక్టర్లు ఏడ్పిచస్తారు."

"అయితే కానీ. నేను కూరలూ అవీ తరిగి ఇస్తాను. నువు వండు. నేనే వండుదును గాని ఆడవాళ్ళవంట రుచిగా వుంటుంది"...

నవ్వింది సుందరి. "మగవాళ్ళంటే నాకరికోలిమంట నెత్తికెక్కుతుంది. వాళ్ళంటే గిట్టదు. నువుతప్ప—" అం దాఖరుకు.


"ఏమిటో ఆ నమ్మకం?"

"నువు నమ్ముతావుగా"—మల్లెమొగ్గలు బయటపడ్డాయి.

భోజనాలు చేస్తూంటే ముఖర్జీ అన్నాడు: "వెల్ మిస్టర్ రావ్!...మనం కష్టపడ్డా, ఆకష్టాన్ని తన శాకపాకాలతో మరిపిస్తోంది. బ్రహ్మాండంగా వుంది."

అదే గమ్మత్తు. అష్టకష్టాలు పడ్డది రావు. కాని 'మనం' అంటాడు ముఖర్జీ. కష్టపడి పనిచేసేవాళ్ళ ఫలితం, కర్రపెత్తనపు వాళ్ళకు దక్కుతుంది కదూ! ఏదైనా మిలిటరీ క్యాంపులోకి వెళితే దారి చూపించిన వాడు, ధైర్యం చెప్పినవాడు, ముఖర్జీ అవుతాడు. కాని రావుకాడు. ప్రమోషనుగాని, బిరుదులుగాని, ఒకవేళ...ఇస్తే గిస్తే ఎవరికి?

దాహంతో సుందరి చచ్చిపోతూ ఉంటే ధైర్యంచేసి రావును పంపాననవచ్చు. కొంత దూరం మోయింపచేశా ననవచ్చు. తన్ను గాక, ఇతర్లను తప్పించటానికే తన జీవిత మనవచ్చు. ఇంకా యిలాంటి లక్ష డంబాలు కొట్టవచ్చు. ఎందుకంటే గొప్పవారి మాటకు వంగతోటకు వంక ఉండదుగా! మనం నిత్య జీవితంలో చూట్టంలేదూ! ఆఫీసర్లు అబద్ధమాడరని, అన్యాయం చేయరని కదూ ప్రభుత్వం నమ్మకం. చిన్నవాడు నిజం చెప్పినా, పైవాడు వినిపించుకోక పోవడంలోనే ఉంది వారి వ్యక్తిత్వం. చిన్నవాడి మాట వింటం చిన్నతనం.



"చుట్ట" రికం

చిత్రం: ఎమ్. రామస్వామి, ఏలూరు.

కాని రావుకికాని, సుందరికిగాని అలాటి భావాలు కలుగలేదు, కలగవుకూడాను. వారికా పట్టింపులేదు.

సాయంసమయాల్లో తుపాకులు తీసుకుని చుట్టుపట్ల వున్న చిట్టడవుల్లో తిరిగి రో దుప్పినో కొట్టుకొని వచ్చేవారు, రావు, ముఖర్జీ. కావలసినంత ఉంచుకొని మిగతాది పల్లెప్రజకు పంచేవారు.

వేటకు వెళ్ళి, ఒక చెట్టుక్రింద కూర్చుండగా రావు కదిపాడు. "ఆడవాళ్ళంటే ప్రత్యేకమైన ఒక ఏహ్యభావం మీ హృదయంలో పేరుకొని ఉందికదూ?"

"............"

"ఎందువల్ల?"

"............"

"ఏమంత చెప్పరానిదా? ఆత్మీయుడనన్న భావంతో అడుగుతున్నాను."

"ఇప్పటికి సరిగ్గా 80 సంవత్సరాల క్రితం ఒక అమ్మాయిని ప్రేమించాను," ముఖర్జీ మొదలుపెట్టాడు. "నాకున్నదంతా ఆమే అనుకున్నాను. ప్రకృతిలోని ప్రతి అణువూ ప్రపంచంలోని ప్రతీదీ ఆమే నాకు. ఐదు సంవత్సరాలు ఆమెను ఆరాధించాను. ఆమె కోసం ఏదైనా చేసేవాణ్ని." ఆగిపోయాడు కొంతసేపు. "ఒకరోజు రాత్రి నా సర్వస్వం అనుకున్న ఆమె నాకు ద్రోహం చేసింది."

"ఈర్ష్య, విరక్తి, వైరాగ్యం కలిగాయి. మూడు సంవత్సరాల నా ముద్దుబిడ్డను నా భుజంమీద వేసుకొని, నాదంతా ఆమెకే వదిలేసి, నిరాధారుడనై, యీ విశాల ప్రపంచంలోకి కదలిపోయాను.

"అప్పట్లో నాకు స్త్రీ అంటే కలిగిన అసహ్యాన్ని, వికారాన్ని, కోపాన్ని నా చిట్టిపాప తన బోసినోటి నవ్వులతో మరపించివేసింది. నా చిన్నారి చిరుతను ఒక అనాథశరణాలయంలో చేర్చి ఆ పిల్లకోసం ఇంటులో చేరాను. పైస ప్రాణంగా దాచి నా పిల్ల కోసం పొదుపు చేశాను. డాక్టరీ చదివించాను. అందమైన వాడితో ఆమెకు ఉద్వాహం చేశాను. నివసించటానికి చక్కని విలాసమందిరం కట్టించిపెట్టాను."

"నాగరికత ప్రబలింది కదూ! భర్తుడిపై మీద దెబ్బకొట్టి రోజుకో భర్తను మారుస్తోంది—ఆ తల్లి పిల్ల"

చాలాసేపు మౌనంగా గడచింది. ముఖర్జీ అన్నాడు: "ఆడదాన్ని నమ్మకూడదు రావ్! నమ్మించి, మన్ని పీల్చి పిప్పిచేసి చక్కాపోతారు. ఏ పవిత్ర బంధాలు అన్నా

ప్రశస్తమైన కాఫీ పొడరు

Fresh, Fragrant & Delicious

ఆంధ్రా కాఫీ పౌడరు

ANDHRA Coffee

ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ, గుంటూరు

Quality is our Motto

దినప్రైవేట్ స్పెచ్ఛ

దినప్రైవేటు మైత్రి


బ్రాంచీలు:- బ్రాడీపేట, బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట, నిడుబ్రోలు.

ఆంధ్రా కాఫీ ఇండస్ట్రీ

H. O. పట్నంబజారు - గుంటూరు-1

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే

కేమిల్ బ్రాండ్ వాడండి



అది కల్తీలేనిది..

# విధి విధానం

రావు. అసలు వాళ్ళు ధనియాలజాతి. చెప్పుతో రాస్తూ నేనుండాలి."

"నేనెందుకు యుద్ధభూమిలోకి వచ్చానో తెలుసా? చచ్చిపోదామనే. ఎవరికోసం ఎందుకు ఉద్యోగం చేస్తున్నావ్? పెండ్లాం కింకా బ్రతికి ఉన్నారంటే, ఏం చెప్పేది? ఒకళ్ళకోసం ఒకళ్ళు బ్రతుకుతారా చెప్పు. ఏదో ఒకటి చేయాలిగా. ఏమిచేయకుండా యింట్లో కూర్చునుంటే యీపాటికి నేను పిచ్చివాడినయి ఉండేవాడిని." ముఖర్జీ కండ్లుతుడుచుకున్నాడు. ఉద్రేకం పొంగిన దుఃఖంలో: "నేనీ పరిస్థితి? దిగజారటానికి కారణం ఎవరు? సంఘంమీద నాకు విరక్తి పుట్టించినదెవరు? ఈ ఆడది కూడా నామీద ఘోర్యాగులు వ్రాసి, నిమార్కులు చేయిస్తుందా? వరకొద్దూ వీళ్ళను...... చిత్రవధ చేయాలి..."

రావు ఒక నిశ్వాసం విడిచాడు. కరుడు కట్టిన అతని భావాలు కరిగించటం కష్టం. కట్టుకున్న భార్య, కన్నకూతురు అతనికి ద్రోహంచేశారు. వాళ్ళకోసం అతనెంతో చేశాడు. సుఖమయమైన సంసారం సాగించటానికి అవరోధం కలిపించారు. విచ్ఛిన్నమయిన అతనిహృదయం విరక్తితో నిండింది.

బసకు చేరుకున్నారు. భోజనాలయ్యాయి. రావు నిషాలో కొంత గడబిడచేశాడు. ముఖర్జీ మతి తప్పేంత త్రాగడు.

తెల్లవారింది. శనివారం. రావులేచి లోనికెళ్ళాడు. ఎక్కడా అతనికి సుందరి కనబడ లేదు. ఒకమూలగా చిన్నదీపం వెలుగుతూ ఉంది. గోడకు వెంకటేశ్వరుని పటం వ్రేలాడుతూంది. అగరు వత్తులు వాసన విరజిమ్ముతున్నాయి. ఏదో చీకటి కదిలినట్లనిపించిందతనికి. అది సుందరి తల. తలార నీళ్ళుపోసుకున్నట్లుంది. ముడి విడి వీపంతా అవే నాట్యంచేస్తున్నాయి.

క్షణం తబ్బిబ్బై ఆశ్చర్యంతో ఒకమూలగా నిలబడ్డాడు రావు. ముఖర్జీ కూడా వచ్చాడు. అతన్ని మాట్లాడనీయకుండా చేశాడు రావు. కొద్దిక్షణాలు యిద్దరూ అలా నిలుచుని, ఈ ప్రపంచ సుఖదుఃఖాల కతీతురాలై, మనస్సును భగవదైక్యంచేసిన, ఆ పవిత్రమూర్తిని, చూచి బయటకొచ్చారు.

"నా కూతురు ఇలాంటిదై—" అన్నాడు మైకంలో ముఖర్జీ.

"అనుకోవటంలో ఉంటుంది. ప్రపంచమంతా ఒక్కలాగా ఉండదు. ఒకర్ని చూచి అందర్ని అంతే అనుకోవటం ఆత్మద్రోహం చేసుకోవటం.

క్షణమయిన తరువాత పూజ అయినట్లు గ్రహించి రావు లోనికెళ్ళాడు. ముఖర్జీ

కాసేపు ఆలోచించి తన మలినముఖాన్ని చూపటం యిష్టంలేక బాధతో బయట కొచ్చాడు.

"సుందరీ..."

"ఆఁ...మీరా! ఇదిగో ఫలహారం."

"పూజచేస్తున్నావే?..."

"మాయింట్లో అంతా యీదినం వెంక టేశ్వరుని పూజిస్తారు. సమయం దొరికింది. అశాశ్వతమైన యీశరీరాన్ని, క్షణకాలం భగవత్సాన్నిధ్యంలో గడిపుతే ఏంపోయింది. అయినా, ద్యూటీలో ఉన్నా, ప్రతిఏడూ ఈదినం ఇంకా అతన్ని కొలుస్తూనే ఉన్నాను. కాఫీకి మీకాలస్యమవుతోం దేమొ! నా సంభాషణలో కాలం గడిపే స్తున్నాను."

"ఫరవాలేదు. ప్రమాదం ఏమీలేదు..."

"ఇంకా...అరె! ఇంతకూ మీరు ముఖం కడిగారా?..."

"అవునుసుమా! ఈ అరణ్య ప్రయాణాల వల్ల అలవాట్లు మారాయి. గబగబ కడిగి వచ్చే స్తాను..." వెళ్ళిపోయాడు.

కాఫీలయ్యాయి. సుందరి అంది:—"మీ వద్ద అన్నీ సుగుణాలే ఉన్నాయి. కాని ఒక్క దుర్గుణముంది."

నవ్వి అన్నాడతను: "ఒక్కటా! భలే దానవు. అన్నీ అవే..."

"కాదు. నేనొకటి కోరుకు నేదా?..."

తల ఊపాడు.

"నెరవేరుస్తారా?..."

"ఏమిటది?..."

"బాసచేయండి."

"బాగుంది. నామీద నాకే నమ్మకం లేదు."

"అది మనభావనలోఉంది. రాత్రి మీరు చేసిన హంగామా యింతకాదు. సినికులు తాగుతారు. తాగనివారు ఉండకూడదా? ఇంత విపరీతంగానా? నామీద వటు. అది మానివెయ్యరూ!"

"అవును సుందరీ. నేను ఏం చేస్తూం టానో నాకే తెలియదు. నేను తాగు తున్నాను. అందులో ఏదో ఆనందముంది నా దేహం పాడవుతుందని గాని, చనిపోతా నని గాని, నాకు చింతలేదు. నా గురించి బాధపడేవారుగాని, నేను బాధపడవలసిన వారుగాని లేరు."

"ఉంటారు..."

"లేరు."

"నీ కాళ్ళు పట్టుకుంటాను, ఈ అలవాటు మానివెయ్యవూ?..."

"సుందరి!..." అతను తబ్బిబ్బయాడు.

"ఏదో అలవాటయింది. బహుశా యిప్పట్లో మానలేను. ఈ పదవి వదలిన తరు వాత అప్పుడేమో." అని,

"మన ప్రయాణం రేపు నిశ్చయించాడు కెప్టెన్. రేపటికి మనం యిక్కడాగి ఆరు రోజులవుతుంది...అతి కష్టంమీద ఒక ఎద్దుల బండి సంపాదించాం......"

తరువాత ఎవరెవరితోనూ మాట్లాడు కో లేదు. ఆరిపోయిన తలకు కొద్దిగా నూనె రాసి చిక్కు తీసుకుంటున్నది సుందరి. గోడకు జారగిలబడి సిగరెట్టు కాలుస్తూ కూర్చు న్నాడు రావు.

సిగరెట్టు పొడి మూలగా గులుపుతూ:— "సుందరీ! నీకు ఒట్టుమని ఇరవై లేవు. ఇంత చిన్న వయస్సులో ఎందుకిలా చేశావు?..."

"ఏం? నేనేమైనా తప్పుచేశానా?..."

"అనే చెప్పాలి ఇతర్రా చెప్పలేను. ఈ పని ఆడవాళ్ళకు పరిపడింది కాదు సుమా!..." అన్నాడు. అతని దృష్టిలో ఎందుకూ పనికిరానివాళ్ళు, ఏమీ లేని వాళ్ళు, సంఘ దూరులకే యిక్కడ స్థాన మని.

సుందరి మాట్లాడలేదు.

"ఎవ్వరూ లేరా నీకు? నీ చరిత్ర చెప్పవూ?..."

'ఎందుకు?..."

"ఊరికే తెలుసుకుందామనే కోరిక..."

"మా నాన్నకు ఆరుగురాడపిల్లలం. ముగ్గురు మొగపిల్లలు..."

"అవునులే మనదేశంలో అతి ముఖ్య పరి శ్రమ అదికదా!..."

"అలా నవ్వితే నేను చెప్పను. మామూలు బడిపంతులుగా ఉన్నవాడు యిందర్ని పోషాలి అంటే?..."

"ఇతర్లకంటె యీ పంతుళ్ళకే పిల్ల లెక్కువేం? బహుశా వారికింకో పని లేదను కుంటాను..."

ఋణగుణధ్వని

ఒక అప్పులు చేసే అప్పారావు ఋణాలిచ్చే ఋణజిత్తుతో ఇలా అన్నాడు.

"నాకు అర్జంటుగా వంద రూపాయలు కావాలి. మీకు నాలో ఆ మొత్తానికి విశ్వాసం ఉండకపోదు."

వెంటనే ఋణజిత్తు మత్తుగా ఇలా అనేశాడు:

"నాకు విశ్వాసం ఎంత మొత్తానికయినా ఉంది. కాని డబ్బే లేదు ప్రస్తుతం."

"నా లెండి వేళాకోళం...ఇదే నేను చెప్పను..."

"బుద్ధిగా కూర్చుంటాను. చెప్పు..."

"నేను మూడవదాన్ని. నాకంటె ఇంకా యిద్దరు ఆడపిల్లలు పెద్దవాళ్ళున్నారు. మొగ పిల్లలు నాకంటె చిన్నవారు. ఒక్క పిల్లకు పెండ్లి కాలేదు. చదువులూ లేవు. ఉద్యో గార్హతపొందే ఉన్నత విద్యాభ్యాసం మాకు లేదు. వేలు పుచ్చించి మా తండ్రి వివాహం చేయలేక పోయాడు. స్కూల్ ఫైనల్ పాసయి బజారువెంట తిరిగేవాడు కూడా వేలడుగుతాడు. పైగా ఉండ యిల్లు గాని, పండ మంచం గాని ఉండదు.

"అసలు గాంధీ, నెహ్రూలు కలలు కనే నవసమాజనిర్మాణం జరగాలంటే యీ మధ్య తరగతిలో మార్పు రావాలి. ఈ కర్మ కాండలు, తద్దినాలు, పండుగలు, పబ్బాలు, బంధువులు, మర్యాదలు, కడుపు కట్టుకొని ఖర్చుపెట్టేస్థితి మారాలి. ధనవంతుడికి ఘనవా లేదు. బీదవాడు పాటించడు. కీలకమైన యీ తరగతి మారాలి.

"కష్టపడి చదువులు చెప్పిస్తే కట్నాలు లేకుండా చేసుకునేవాడున్నాడా? నేనొక టంటాను. కోపం తెచ్చుకోవద్దు రావ్. పురుషత్వమున్న మగవాడు ఆడదాని సొమ్ము కాశిస్తాడా? జ్ఞానం, సంస్కారానికి బదులు డబ్బేనా ప్రధానం. వీలిస్తే కుదూ పిని, కులటనూ చేసుకుని ఆజన్మాంతం దుఃఖం అనుభవించటానికి సిద్ధపడే యీ కుక్కల్లాంటి మగాళ్లకు సిగ్గులెలా లేవు?..." ఆమె ఉద్రేకపడింది. అధరాలు చలించాయి. చెక్కిళ్లు ఎర్రబారాయి.

కొంతసేపయిన తరువాత, పట్టుకుచ్చు లాంటి జుట్టును, ముచ్చటముడివేసింది. దువ్వె నకు పట్టుకొన్న వెంట్రుకలు తీసి ప్రేలికి ఉండగా చుట్టింది. ఆ ఉండ ప్రక్కగా ఉంచి—"ఇలాంటిపరిస్థితులలో ఏంచేయాలో చెప్పు. నేను ధైర్యంచేసి ముందడుగు వేశాను. ఇందులో తప్పు మరెందులోనూ నాకు దారి లేదు. నాకు మావాళ్లు నీళ్ళు వదిలారు. నన్ను వారు ఆదరించాలని, ఆదరిస్తారని నాకు నమ్మకం లేదు ఆతరువాత నా ముఖం వాళ్ళు చూడలేదు.

"మొన్న మా పెద్దక్కయ్యకు ఒక ముసలి వాడితో పెండ్లి అయిందని తెలిసింది. కడమ వాళ్ళ సంగతి నాకు తెలియదు. అంతకన్నా మా నాన్న ఏమీ చేయలేడని కూడా నాకు తెలుసు. కట్నం కావాలని కోరుకునే ఆ కొడుకును కన్నతల్లి, తన తండ్రి తనకు కట్నమిచ్చేటప్పుడు ఎంత కష్టపడ్డాడో మరచిపోతుంది......

"అప్పుడప్పుడూ నాకు మిగిలిన డబ్బు వారికి పంపుతూ ఉంటాను. నా కెప్పుడూ వాళ్లు ఉత్తరం వ్రాయలేదు. నేనూ వ్రాయ

# ★ విధి విధానం ★

లేదు. కనీసం మా అక్కయ్య పెండ్లి విషయం కూడా నాకు తెలుపలేదు. తెలిపితే, నేను వెళితే, వాళ్ల ఉన్నత వంశానికి, ఉత్తమ సంస్కారానికి ఏం దెబ్బ తగులుతుందోనని భయం. బ్రతికి ఉన్నంతవరకూ సంపుతూనే ఉంటాను. చచ్చిపోతే నా, ఫరవాలేదు. నాకోసం ఎవరూ విచారించేవారు లేరు..."

"ఛా! ఛా! తప్పుకాదూ? కండ్లు తుడుచుకో."

సుందరి పైటతో కండ్లద్దుకుని "ఎప్పుడూ వాళ్ళచాటున ఉన్నదాన్ని. పది మందిలోకి వచ్చాను. కాని ఎప్పుడూ అమ్మను, వాళ్ళను చూడాలని మనస్సు కుంజుతూ ఉంటుంది హృదయం రెప రెప కొట్టుకుంటుంది..." బావురుమందామె.

"నేను దుఃఖం చూడలేను సుందరీ! నన్ను కూడా ఏడిపించకు."

"కళ్ళెంవేసి లాగిపట్టాను నామనస్సును రావ్! మాతృహృదయంలో స్థానముంటుందని నాకు తెలుసు. కాని ఆసంఘంలో... ఆ ఊళ్ళో నాకు స్థానం లేదు. నేనేం తప్పు చేశాను? అయినా నేను సంఘభ్రష్టను, కులభ్రష్టను, జాతిభ్రష్టను......"

ఆమె కండ్లలో కడవలు పగిలాయి. అతనూ కళ్లు అద్దుకున్నాడు. ఆ వేదనలో ఆలోచనలేక ఆమెను దరిజేర్చుకొని కన్నీళ్లు తుడిచాడు. సానుభూతిని పొందే ఆ విషాద హృదయపు దుఃఖప్రవాహం కట్టలు త్రెంచుకుంది. అతనివడిలోపడి పసిపిల్లలా భోరున ఏడ్చింది. వీపు నిమురుతూ అనునయిస్తున్నాడతను. స్వచ్ఛమైన మానవ హృదయపు సంక్షోభం ఆమెలో ఉంది. ప్రశాంతమైన సంసార జీవితానికి అలమటిస్తున్నది.

చాలాసేపు గడచిపోయిన తరువాత ఆమె అతనివడిలో ఉన్నట్లు గ్రహించుకుని, సిగ్గుపడింది. దూరంగా జరిగి పమిటి సర్దుకుంది:

"అన్నావు ఉత్తమవంశంలో పుట్టానని. చెప్పావు ఇంటరుదాకా చదివానని. చేస్తున్నావు యీ సిపాయిఉద్యోగం. ఎందుకో చెప్పమంటె ఎందుకు చెప్పవూ?..." ఆమె అతనికండ్లలోకి చూచింది. అతనింకేమీ చెప్పకుండా వెళ్ళిపోయాడు.

ఏకాదశి. శనివారంకూడాను. ఆమె కఠినోపవాసం. అయినా ఆమె వంట చేస్తోంది. ఆమెను అడ్డుపెట్టేశక్తి వారిద్దరికి లేదు. ఇద్దరూ బాధపడ్డారు. భారతగృహిణి అంతేకదూ!

ఆతరువాత తెల్లవారి వారిప్రయాణం. బండిమీద సాగింది. రోడ్డుచేరుకొని, రైలు సేషనుకు వచ్చి, మొత్తానికి వారొక పెద్ద యూనిటు చేరుకున్నారు. విశ్రాంతికోసం వారింకా కొన్నిరోజులుండే ఏర్పాటు చేశాడు—ఆమిలటరీయూనిటు ఆఫీసరు.

సుందరిని ఆడవాళ్ళ క్వార్టర్సులోకి పంపారు. ముఖర్జీ ఆఫీసర్ల గదిలోకి వెళ్లాడు. రావుకి సిపాయీల నివేశనాల్లో స్థానం.

అయిదురోజులిలా గడచిపోయాయి. ఈలోపున సుందరి, రావులు కలుసుకోలేదు. వాళ్ళు, వీళ్ళయిళ్లు దూరంగా ఉండటం కొంతకారణం. 'సుందరి తన్ను బాగా ప్రేమిస్తున్నది' అనుకునేవాడు రావు. కాని తనూ ఆమెను ప్రేమిస్తున్నట్లుగా బాధపడేవాడు. ఆవిడనుండి దూరంగా ఉంటె అతని కిప్పుడెలాగో ఉంది. ఏదో వెలితి, దేన్నో పోగొట్టుకున్నట్లు. ఏదో ఆత్మీయమైన, ప్రియమైన, అమూల్యమైన, ఆరాధ్యమైన వస్తువునుండి దూరంగా విసరి వేసినట్లుంది. ఆలోచనలో ఆ వేదన అధికమైతే అదే పనిగా త్రాగుతున్నాడు.

సుందరి పరిస్థితికూడా యిలాగే ఉంది. ఇంట్లో యింతమంది పిల్లల్లో తన్ను ఇంత సానుభూతిగా చూచినవారులేరు. ఈ మిలటరీ పద్ధతుల్లో బీడుపడిన తనహృదయం పులకించింది. ఎండినహృదయం చిగురించింది. ప్రేమనికారం యిలా ఉంటుందన్న విషయం ఆమె ప్రథమంగా అనుభవించి బాధపడుతూంది. స్వచ్ఛమైన, నిర్మలమైన ఆమె మనస్సులో ముద్రితమైన అతని మూర్తిని మరచిపోలేకపోతోంది. ఆమె ఏమిచేస్తోందో కూడా మరచిపోతోంది. కూర్చున్నచోటనే కూర్చుని అర్థంపర్థంలేని, ఇది అని చెప్పరాని ఏదోఆలోచనల్లో ఉంటోంది.

ఇవ్వాళ క్రొత్తపోస్టింగ్స్ యిచ్చారు. రావును పూనా వేశారు. కలకత్తాకు ముఖర్జీని పంపుతున్నారు. సుందరిని ఢిల్లీకి...

ఆ వేళ అంతా మళ్ళీ స్టేషనులో కలుసుకున్నారు.

ముఖర్జీ వెళ్ళవలసినరైలు వస్తోంది. కెప్టెన్ దుస్తుల్లో ఉన్న అతనికి రావు మామూలు సైనికునిలా శాల్యూట్ కొట్టాడు. ముఖర్జీ కండ్లల్లో నీళ్లు చూచి ఆశ్చర్యపడ్డారు. భావాలకు భాషలేదేమో! ముఖర్జీ అతన్ని అమాంతం కౌగలించుకున్నాడు. 'జీవితాన్ని జయించ గలవు రావ్! విధి నీచేతుల్లో ఉంటుంది. భగవంతుడు నిన్ను ప్రేమగా చూస్తాడు." అంతకన్నా మాటలు అతనికి చేతకాలేదు.

"సుందరీ! ... నీముందు నేను చాలా అమానుషంగా ప్రవర్తించానని తరువాత తెలుసుకున్నాను. నా జీవితం సుఖమయం కావాలని హృదయపూర్వకంగా దీవిస్తున్నానమ్మా!"

వ్యాకరణం మేష్టారు: 'నేను అబద్ధాలాడతావు' ఇందులో తప్పేవిట్రా బాబీ.

బాబీ: "నీవు అబద్ధాలాడతావు" లేదా "నేను అబద్ధాలాడను" అంటే సరిపోతుందండీ.

ఆమెవంగి అతనిపాదధూళి స్వీకరించింది. ముఖర్జీ కదిలాడు. చిన్నపిల్లవాడిలా ఆమెవద్ద కూర్చున్నాడు "చూడు. నన్ను నీలాగ కట్టివేయగలిగిన వ్యక్తి యీ ప్రపంచంలో లేదు. నాయింటి తలుపులు నీకోసంఎప్పుడూ తెరచి ఉంచుతానమ్మా! నువ్వన్నావు కదూ నిన్ను పెంచుకోమని. భగవత్సాక్షిగా యివ్వాళ నువ్వు కూతురివి. తండ్రియింటిని స్వర్గంచేయమ్మా! వీలైనన్ని సార్లు నీపాదం నాయింట్లో మోపవమ్మా!..."

"ఛీ! పెద్దవారు ఏడవ వచ్చునా?..." ఆమె అంది.

"బండికి టయిమయింది గార్డు విజిలు కూడా వేశాడు" అన్నాడు రావు.

"ఈబండిపోతే మరో బండికి వెళతాను. కాని మిమ్మల్ని విడవలేకుండా ఉన్నాను. నన్ను మరచిపోకుండా మీయిద్దరూ నా యింటికి వస్తూంటారు కదూ!..."

"తప్పకుండా."

"సుందరీ! ఎటువంటి కష్టమొచ్చినా, నన్ను మరచిపోకమ్మా!..."

అతనిబండి వెళ్ళిపోయింది. అతను వెళ్ళిపోయాడు.

సుందరి వెళ్ళవలసిన రైలు వచ్చేవేళయింది. ఇద్దరూ కూర్చున్నారు. ఏమి మాట్లాడుకోవాలో వాళ్ళకర్థంకావటం లేదు.

"మళ్ళీ మనం కలుసుకోలేమేమో!..." అంది సుందరి.

"ఏమో!" అయోమయంగా అన్నాడతను.

"ఉత్తరాలు రాస్తూఉంటావు కదూ?"... ఏదో ఆప్యాయత.

"ఊఁ" ఏదో బాధ అతనిలో.

బండివచ్చింది. సుందరి ఎక్కింది పెట్టె ప్రక్క నిలుచున్నాడతను.

"ఈ అయిదురోజులూ ఏదో బాధగా ఉంది నాలో..." అంది.

"నాకూ అలాగే ఉందేం?..."

"పైనకూర్చో యింకా టయిముంది" ఎక్కి ఆమెప్రక్క కూర్చున్నాడతను.

"నిన్ను చూడాలని బుద్ధిపుడితే ఎలా?" అందామె.

"అవును ఎలా?" అతని బుర్రపని చేయటంలేదు.

# నక్షత్ర ఫలితాలు

**[30-9-59 మొదలు 6-10-59 వరకు]**

ఈ వారము గ్రహస్థితి.

| | | | |
|---|---|---|---|
| శ | | | |
| | తే 4 దీని బుధుడు తులలో ప్రవేశించును. | | |
| | సింహ, కన్యా, తులా, వృశ్చికములలో చంద్రుడు. | | కు |
| శ | గు | | రబు శుర |

*** అశ్విని [చూ, చే, చో, లా] ***

మీ ఆలోచనల ప్రకారము ఈ వారము కార్యక్రమాలు జరుపుటకు కొందరు అడ్డు వస్తువుంటారు. కొన్ని సందర్భాలలో అశాంతి, బంధువిరోధము కలుగుతవి. కోర్టు దావాలు అనుకూలముగా తీర్పు అయినా మరి కొన్ని క్రొత్తచిక్కులు కలుగుతాయి. కొర్రలు రాగులు వంటి అపరదినుసులు, మినుములు, ఉప్పు, నువ్వులు, నూనె సంబంధమగు వస్తువుల వర్తకులకు లాభము. అన్యజాతివారివల్ల గౌరవము కలుగుతుంది. 8 వ భార్యకు అనారోగ్యము, అధిక ఖర్చులు.

*** భరణి [లీ, లూ, లే, లో] ***

ఈ వారము ఎంత ప్రయత్నించినా అనేక ఆటంకములు కలుగుతవి. సాహసము పట్టుదల కలవారగుటచేత నిరాశచెందక ప్రయత్నించి కలిగిన చిక్కులు విప్పుకొని మేలు పొందుతారు. సోదర సహాయమువల్ల ఒడిదుడుకులు సర్దుకుంటాయి. జాగ్రత్తగా వుండకపోవడమువల్ల అవయవములకు దెబ్బలుతగిలే ప్రమాదము తప్పవచ్చును. గనుల యజమానులకు, భూగర్భశాస్త్రజ్ఞులకు, ఖనిజ వ్యాపారస్తులకు, పోలీసుశాఖ ఉద్యోగులకు కష్టముతో కూడిన యోగము.

## బి. నరసింగరావు

*** కృత్తిక [అ, ఈ, ఊ, ఏ] ***

మీరు ధైర్యముతో వృత్తి, ఉద్యోగాలలో ముందంజవేసి హోదా ఆదాయము పెంచుకొంటారు. కొత్త అనుకూలతలు యేర్పడుతవి. మీ బుద్ధికుశలతవల్ల ఉపద్రవాలు దాటుతారు. మీరు వేసుకున్న పథకము ప్రకారము అన్నివిధాలా డబ్బు చేతికి అందుతుంది. మాట నిలుకుబడితో పరిస్థితులలో అనుకూలమైన మార్పులు తెచ్చుకొనకలుగుతారు. ఈశాన్యదిక్కునుండి బంధువుల క్షేమవార్త తెలుస్తుంది. గణిత శాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు, చిత్రకారులకు, నటీనటులకు యోగకాలము.

*** రోహిణి [ఓ, వా, వీ, వూ] ***

ఈ వారము మీకు యోగప్రదము. అనుకుండా నిలిచిపోయిన పనులు ఈ వారము సుముఖమవుతాయి. అధికారముతోపాటు ధనాదాయము కూడా పెరుగుతుంది. బిరుదులు పొందుట, సన్మానమువంటి శుభయోగములు కలుగుతాయి. పండితగోష్ఠి, నూతన గ్రంథములు చదువుటచే విజ్ఞానాభివృద్ధి కలుగుతవి. పిల్లల మేలుకొరకు మీరు కొన్ని ఏర్పాట్లుచేస్తారు. వర్తకులకు లాభయోగము. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలుకాలము.

*** మృగశిర [వే, వో, కా, కి] ***

ఈ వారము లౌకిక వ్యవహార రంగములో చాలా జయప్రదముగా వుంటుంది. ఆదాయము ఎక్కువ అవుతుంది. నీటిమీద ప్రయాణముచేయవలసి వుంటుంది. కవితాగోష్ఠి, గానసభలు మున్నగు వినోదములలో పాల్గొని బంధుమిత్రులతో కలిసి శుభకార్యములలో మృష్టాన్న భోజనము చేస్తారు. బియ్యము, వెండి, నూలు, బట్టలు వ్యాపారస్తులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. వారమంతా శుభయోగములతో కూడివున్నా మానసికాందోళన కలుగుతూ వుంటుంది.

*** ఆరుద్ర [కూ, ఖ, జ, ఛ] ***

ఈ వారము మీకు యిష్టకార్యసిద్ధి, ధనధాన్యవృద్ధి, వివాహాది శుభకార్యములలో పాల్గొనుట, పరోపకారమువల్ల కీర్తి, తలపెట్టిన కార్యములలో జయము, వాహనయోగము కల్గుతాయి. విలువగల వస్తువుల క్రయవిక్రయాలలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. ఇంట్లోవారికి అలంకారప్రాప్తి. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది.

**పునర్వసు [కే, కో, హా, హీ] ***

ఈవారము మీకు కార్యభారము ఎక్కువ, రాబడి తక్కువ. గృహావసరములు తీరక కలతలు. అకాల భోజనంవల్ల అనారోగ్యము కలుగుచున్న సూచనలు కనబడగానే, ఔషధ చికిత్స పొందడము, విశ్రాంతి చేయించుట మేలు. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలు, వర్తకులకు

---

"వస్తావుకదూ? వ్రాస్తే..."

"ఓ..." తడుముకున్నాడు మాటను.

"నేను నీకు జ్ఞాపకముంటానా?..." తల ఊపాడు.

"నన్ను చూడాలని నీకు బుద్ధిపుడితే వస్తావుకదూ!..." అతను తలెత్తి ఆమె ముఖంలోకి చూచాడు, కన్నీళ్లు నిండిన కంట్లతో... ఆమెకళ్లు కూడా తడిశాయి.

కొద్దిక్షణాలు గడిచాయి. "ఉత్తరాలు వ్రాసుదు మానివెయ్యవూ?..."

"ఊఁ" అవును, కాదూ అన్నట్టుగా అన్నాడు.

విజిలువేసి రైలును కదలమన్నాడు గార్డు.

"రైలు కదులుతోంది" అందామె తొందరగా.

లేచాడతను కండ్లొద్దుకున్నాడు. ఆమె కన్నీళ్ళ కళ్లతో అతన్ని చూస్తోంది.

రైలు నడుస్తూంది.

"ఎంతభయంకరమైంది ఈ వీడ్కోలు" అన్నాడతను.

"దిగు రైలు బాగా వేగం హెచ్చిపోయింది"

గబగబ దిగబోయాడు. ప్లాటుఫారం చివర కాలుజారి పడ్డాడు.

"ఆఁ..." అంటూ అరిచిందామె "దెబ్బ తగిలిందేమో! దెబ్బ తగిలిందేమో!" హృదయం ఘోషిస్తోంది. రైలు దాటిపోయింది. అతను కనిపించటంలేదు. ఆమె వణికిపోతోంది. హృదయం గగ్గోలు ఎత్తుతూంది.

అతను లేచాడు. మోకాళ్లకు బాగా దెబ్బతగిలింది. పట్టుకుంటున్నాయి కాని లేచాడు. "ఇంకో నా రైలు రాదేం... నా రైలు రాదేం..." పిచ్చి పిచ్చిగా మాట్లాడుకుంటున్నాడు. ★